కొత్తకోణంలో గీతారహస్యాలు

రెండవ భాగం

# ఆత్మగీత

డా॥ వాసిలి వసంతకుమార్














1. గీతాసారాంశం సంసారయోగమే !
2. గుహ్య, గుహ్యతర, గుహ్యాత్మక గీత
3. ఈ మానవీయ రేఖ ఒక మాననీయ గీత
4. కాలరేఖపై ప్రభవించిన పోరాట పటిమ
5. అలలా ఎగసినా ప్రవాహతత్వమే
6. బాంధవ్యాలకంటే బాధ్యతలే ప్రాణప్రదాలు
7. సహనం ఒక అదృశ్య పోరాటం
8. పొసగిన వైయక్తత పొసగని సామాజికత
9. తప్పిదాలను లెక్కించటమూ స్వధర్మమే !
10. ఆచరణమార్గం చూపే అతీంద్రియ గీత
11. వివేక ఆనందం శుద్ధఅహంకారమే
12. నాడు ఆకాశవాణి ... నేడు అక్షరగీత
13. 'గురు'క్షేత్రంలో 'స్వ'ఆత్మదర్శనం
14. 'వర'పుత్రులే ... అయినా దాయాదుల పోరే !
15. జ్ఞాన విజ్ఞాన ప్రజ్ఞాన విజయగీత









16. వ్యాసగీతలో అదృశ్య అక్షరాలు
17. విశ్వరచనా వ్యాఖ్యానవేదిక
18. 'సృష్టి'తత్త్వాన్ని పొదువుకున్న 'విరాట్'రచన
19. సమతుల్యత సాధ్యం కావాలి !
20. అవసరాలు, అవకాశాలే అస్తిత్వక్షేత్రాలు
21. మానసిక చేష్టలు ఉడిగిన తర్వాతనే ..
22. మన జీవితం ఆత్మజ్ఞాన యోగక్షేత్రం
23. కర్మక్షేత్రమేకానీ క్రీడాక్షేత్రం కాదు
24. అవ్యక్తం వ్యక్తం కావలసిందే ...
25. అందరూ కావలసినవారే ! అన్నీ కావలసినవే !!
26. బాధ బుద్ధిని బంధిస్తే ...
27. మానసిక సన్యాసంతోనే నిగ్రహ మనుగడ
28. ఇచ్ఛ+క్రియ+జ్ఞానం=శక్తి
29. ఆ దరిన విశ్వం ... ఈ దరిన వ్యక్తి
30. మనసూ, హృదయమూ పవర్‌ఫుల్ కావాలి !
31. జీవిక ఒక గురుతర బాధ్యత
32. కార్యక్షేత్రంలో మనది భ్రమాన్విత జ్ఞానమే!
33. విడగొట్టి చూడటం విశ్వజ్ఞత కాదు
34. ఆలోచన మసకేస్తే అంతటా విషాదమే !
35. పారాడటం కాదు ... పోరాడటం !
36. దేహధర్మంతో ఆత్మదర్శనం కలగాలి !
37. భ్రమించటం జ్ఞానానందం కాదు ?!
38. దేహం కాదు ... దేహాత్మతత్త్వం తెలియాలి !
39. వికారాలకు ఆకరం మానవ ఆకారమే !
40. అసంపూర్ణ పరిణామమే పునర్జన్మ
41. ఆత్మజ్ఞానం ... ఆనందం నెలకొనటానికే !
42. స్వయంసంపూర్ణం కావటమే ఆత్మజ్ఞానం
43. మానవక్షేత్రాలు పరోన్ముఖం కావాలి !
44. స్వభావనియత కర్మాచరణ

కొత్తకోణంలో గీతా రహస్యాలు : రెండవ భాగం

# ఆత్మగీత ...





| | |
|---|---|
| 45. విషాద అంశ ఆత్మ ఉద్ధరణకే ! | 250 |
| 46. దుర్బలత్వం నుండి ధీరత్వానికి ... | 256 |
| 47. మానసికక్షేత్రమే ఆత్మజ్ఞాన భూమిక | 260 |
| 48. కర్మబంధం నుండి జ్ఞాన సిద్ధికి .. | 268 |
| 49. ఉరిమిన శంఖం ... మెరిసిన విషాదం | 276 |
| 50. విచారవర్తనంలో ఆత్మవిచారణ | 285 |
| 51. ఆత్మతత్వం వికార రహితం | 290 |
| 52. సంయోగ, వియోగ ఆత్మజ్ఞానం | 295 |
| 53. ఆత్మది ఆశ్చర్యార్థక అస్తిత్వం | 298 |
| 54. సాలీడులా అల్లుకుపోకూడదు?! | 303 |
| 55. ప్రాపంచిక ఆసక్తులు తగ్గాలి! | 306 |
| 56. ఆత్మ ... జీవాత్మ! పరమాత్మ!! | 309 |
| 57. మానసికక్షేత్రం కురుక్షేత్రం కాకూడదు! | 314 |
| 58. కాలంతో కాలాతీతంగా ... | 318 |
| 59. ఉత్పత్తి, వికాస చేష్టలే కర్మలు | 324 |
| 60. యోగజీవనం ... విముక్తం కావటానికే! | 328 |
| 61. విశ్వసిస్తేనే రహస్యం వెల్లడయ్యేది | 334 |
| 62. ఆత్మదర్శనమే యోగమాయ | 337 |
| 63. నాటి ప్రాకృతిక కర్మలే నేటి స్వాభావిక సంస్కారాలు | 340 |
| 64. మానవత్వం + దివ్యత్వం + విశ్వత్వం = ఆత్మతత్వం | 346 |

65. మానవ జీవనం మానసిక క్రీడనే 350

66. మానసికం నుండి హృదయక్షేత్రానికి .. 356

67. మానసిక ప్రాంగణంలో దివ్యాగ్ని రాజిల్లాలి! 360

68. అంతర్యుద్ధంలో అంతరంగహోరు 366

69. కాలజ్ఞానం ఆత్మజ్ఞానమే! 369

70. కర్మాచరణే యౌగిక ప్రతిభ 374

71. రూపం కరిగితేనే అరూప చైతన్యావిష్కరణ 379

72. మనం దేహ రూపులం - ఆత్మ స్వరూపులం 384

73. భౌతిక, అధిభౌతికల 'ఆత్మ'యోగం 387

74. పదార్థ పరార్థతల 'ఆత్మ'యోగం 390

75. యోగేశ్వర విశ్వ'రూప' దర్శనం 395

76 జితేంద్రియ కర్మానుష్ఠానం 399

77. ఆత్మ శుద్ధత్వమే బ్రహ్మత్వసిద్ధి 405

78. 'స్థితం' కాగలగటమే 'అద్వైత'సిద్ధి 409

79. సాత్విక సంపన్నత : యోగ పరిపూర్ణత 414

80. సాంసారిక క్షేత్రం ద్వంద్వాతీతం కావాలి ! 421

81. సురప్రవృత్తి : అమృత జీవనం 429

82. బ్రహ్మత్వం : ఆత్మయోగం 437

83. యోగవిభూతుల యౌగికగీత 444


## కథా గీత


84. మనసులోలేని మంచి మరెక్కడా ఉండదు 449

85. జీవించటం చిలుకపలుకు కాదు ... 455

86. మేకప్ తాత్కాలికమే 462

87. కాయం, కలిమి కలకాలం నిలువవు 465

# విషాద అంశ ఆత్మ ఉద్ధరణకే!

"మనం పుడుతూ ఏడుస్తాం ... మరణిస్తూ ఏడిపిస్తాం ... ఈ జనన మరణాల మధ్యన జీవితమంతా భావోద్రేకాలభారమే" అన్నాను చైతన్యతో.

నేను నోరు విప్పింది చైతన్య కోసమే అయినా ఆతృతగా ప్రశ్నించటం ధర్మారావు నైజం. అది పుట్టుకతో వచ్చింది కాబట్టి మధ్యలో పొమ్మన్నా అంత సులభంగా పోదు. అందుకే "మనం ఎంత యోగం చేసుకుంటున్నా మానవ జీవితంలో విషాదం తొంగిచూడవలసిందేనా?" అన్నాడు.

"జీవితానికైనా, జీవనయోగానికైనా విషాదం నేపథ్యమే తప్ప అదే సర్వం, సర్వస్వం కాదు" నా జవాబు.

> సెల్ఫ్ రెవల్యూషన్ అంటే ఆత్మ క్రాంతి ... సెల్ఫ్ రియలైజేషన్ అంటే ఆత్మ ఎరుక పోనీ ఆత్మ దర్శనం. సెల్ఫ్ రెవల్యూషన్ నుండి అంతరంగ ప్రయాణం ప్రారంభం. ఇదే యోగ పరిభాషలో చెప్పుకునే అంతరంగ యాత్ర.

"అంటే విషాదాన్ని అనుభూతిస్తే తప్ప ఆత్మజ్ఞానం సాధ్యం కాదంటారా?" చైతన్య ప్రశ్న.

"చైతన్యా! సెల్ఫ్ డిప్రెషన్ నుంచే సెల్ఫ్ రియలైజేషన్ సాధ్యమౌతుంది" నా స్టేట్‌మెంట్.

"ఎలా?" బ్రహ్మయ్య ... చాలకాలం తర్వాత మాట కలిపాడు.

"బ్రహ్మయ్యగారూ ... మన మాటల్లో సెల్ఫ్ డిప్రెషన్ అంటే ఆత్మ గ్లాని ... సెల్ఫ్ రెవల్యూషన్ అంటే ఆత్మ క్రాంతి ... సెల్ఫ్ రియలైజేషన్ అంటే ఆత్మ ఎరుక పోనీ ఆత్మ దర్శనం".

"అర్థం కావటం లేదు" కోరస్‌గా ముగ్గురూ.

"సింపుల్‌గా చెప్పుకోవాలంటే డిప్రెషన్‌లో కూరుకుపోతే ఆత్మహత్య వైపు మనసు పరుగులు తీస్తుంది ... అయితే ఆ సెల్ఫ్ డిప్రెషన్ నుండి బయటపడి విచక్షణతో జీవన ప్రయాణం ప్రారంభిస్తే సెల్ఫ్ రెవల్యూషన్ సాధ్యమౌతుంది. ఇదే ఆత్మ క్రాంతత్వం.

కొత్తకోణంలో గీతారహస్యాలు

# దుర్బలత్వం నుండి ధీరత్వానికి ...

"స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ" – స్వజనుల్ని హతమార్చి మనం సుఖించగలమా? – సుఖించలేం అన్నది అర్జునుడి వివేక జ్ఞానం. అయితే కురుక్షేత్రంలో "సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ" – కౌరవ పాండవ సేనల నడుమ కృష్ణుడు రథాన్ని నిలిపిన తర్వాత, పాండవ మధ్యముడైన అర్జునుడు ఇరుసేనలను కలయచూసిన తర్వాత కలిగిన మనోవికార ఫలితం విషాదయోగం. అందుకే "న కాంక్షే విజయం ... న చ రాజ్య సుఖాని చ" అన్న వివేకయోగం కలిగింది.

విషాదాన్ని వెన్నంటిన వివేకంతో విజయం వద్దనుకున్నాడు ... రాజ్యం అక్కర్లేదనుకున్నాడు... ఇక, సుఖాలు మాత్రం ఎందుకనుకున్నాడు. అప్పటివరకు తన గతజీవితం 'రాజ్యసుఖలోభం'తోనే సాగుతూ వచ్చిందని అర్థమయ్యాక తనపై తనకే విరక్తి పుట్టింది. ఆ విరక్తి ఎంతటిదంటే ప్రతీకారవాంఛ లేకుండా, అస్త్రశస్త్రాలు లేకుండా మిగిలిన తనను కౌరవ సంతతి సంహరించినా తనకు మేలే అని అర్జునుడు కృష్ణుడి ముందు 'శోక సంవిగ్న మానసు' డయ్యాడు.

> ఫలితం ఆవిష్కృతం కానున్న సమయంలో మరణశయ్యపైన వివేకోదయమైనట్లు మాట్లాడినంత మాత్రాన గత జీవితం తుడిచిపెట్టుకుపోదు. పైగా అది క్షుద్రమైన హృదయ దౌర్బల్యమే అవుతుంది ... ఒక విధంగా అపకీర్తికి తావలమవుతుంది.

"యది మా మప్రతీకార మశస్త్రం శస్త్ర పాణయః" అన్న అర్జునుడి మాటలు తాను అప్పటివరకు శస్త్రధారుణ్ణీ, ప్రతీకార వాంఛా ప్రేరేపితుణ్ణీ ధ్వనిస్తున్నాయి. అది క్షాత్రతత్వం ... అదే రణక్షేత్రతత్వం కూడా. అయితే కురుక్షేత్రంలో ఇరుసేనల మృత్యు స్థితిని మానసికక్షేత్రంలో దర్శించాక తన భవిష్యత్తు శూన్యమే అని గ్రహించాడు. ఆ శూన్యస్థితి అనుభూతించాడు. కాబట్టే కురుక్షేత్ర సంగ్రామం జరగకుండానే ఆత్మీయుల సహజీవనంతో తాను 'శూన్య జీవనం' గడపాలన్న నిర్ణయానికి వచ్చాడు. మొత్తానికి రాజ్య సుఖలోభతత్వమే తన విషాదయోగానికి నేపథ్యమని తెలుసుకోగలిగాడు. కాబట్టి

కొత్తకోణంలో గీతారహస్యాలు

# మానసికక్షేత్రమే ఆత్మజ్ఞాన భూమిక

అంతరాత్మ- ఈ దేహాన్ని ఆవరించుకుని ఉన్నది.

పరమాత్మ- ఈ విశ్వాన్ని పొదువుకుని ఉన్నది.

అంతరాత్మ అయినా, పరమాత్మ అయినా ఆత్మనే.

అయితే అంతరాత్మది దేహసాంగత్యం ... పరమాత్మది సృష్టిసాంగత్యం.

అంతరాత్మ పరఆత్మగా పరిణమించటమంటే ద్వైత ప్రవృత్తి నుండి అద్వైత ప్రవృత్తిని చేరుకోవటమే. అదే జ్ఞాన వర్చస్సు.

*"న త్వేవాహం జాతు నాసం, న త్వం నేమే జనాధిపాః*
*న చైవ న భవిష్యామః సర్వే వయ మతః పరమ్"*

ఆయుష్షు అనేది కాలగమనంలో వొదిగిన వొక కాలగమనికనే. అలాగే రూపంలోని ఆత్మసైతం వర్తమాన రూపంలో వొదిగేదే తప్ప శాశ్వతత్వానికి ప్రతీక కాదు. కాబట్టి మన ఈ జన్మ ఆత్మవిస్తీర్ణంలో ఒక చిరునామా మాత్రమే.

కృష్ణుడు పరమాత్మనే ... రూపం వేరు ... దేహం వేరు. కృష్ణుడి ప్రవృత్తి అర్జున ప్రవృత్తి కంటే భిన్నం. అర్జున ఆత్మప్రవృత్తికి పరంగా ఉన్న ఆత్మప్రవృత్తి కృష్ణఆత్మదిగా కనిపిస్తుంది ... ఆ పరఆత్మ ఆవిష్కరిస్తున్న జ్ఞానాన్ని నిశ్శబ్ద క్షేత్రంలోని మానవ ఆత్మ అందుకుంటోంది. 'నేను' లేని 'కాలం' లేదు. అంటే ఆత్మ, కాలమూ సహవాసులని అర్థం. రెండూ అదృశ్యాలే ... అయినా సహప్రయాణీకులే. కాలానికి ఆయుష్షంటే ఎంతని చెప్పగలం! అది ఏ కొలమానానికీ అందేది కాదు. ఓ ఏడాది కాలం అన్నామనుకోండి - అది సంపూర్ణ కాలాన్ని ప్రతిబింబించటం లేదు కదా - అది కాలగమనంలో వొదిగిన వొక కాలగమనికనే. అలాగే రూపంలోని ఆత్మసైతం వర్తమాన రూపంలో వొదిగేదే తప్ప శాశ్వతత్వానికి ప్రతీక కాదు. కాబట్టి మన ఈ జన్మ ఆత్మవిస్తీర్ణంలో ఒక చిరునామా మాత్రమే.

కొత్తకోణంలో గీతారహస్యాలు

# కర్మబంధం నుండి జ్ఞాన సిద్ధికి ...

జ్ఞానం అంటే వివేకం ... అంటే తెలివితేటలు ప్లస్ చదువుసంధ్యలు. ఫలితం సమబుద్ధి. తత్ఫలితంగా మన తత్వంలో సమత్వం సిద్ధించాలి. ఇదే సిద్ధత్వం ... ఇదే సమాధి ... ఇదే యోగం. సమత్వ దృక్పథమే జ్ఞానయోగం. ఆలోచన ఒక్కటే జ్ఞానం కాదు ... లోచనా జ్ఞానమే. బుద్ధికుశలత జ్ఞానం. దేశ దేశాలు తిరిగి రావటం, పుస్తకాలు పుస్తకాలకు తలకెక్కించుకోవటం విజ్ఞానం. అంతర్యానంతో అందివచ్చేది ప్రజ్ఞానం. మన జ్ఞానం వ్యాపితం కావటం విజ్ఞానం. మన జ్ఞానం మూలాల్లోకి చొచ్చుకుపోవటం ప్రజ్ఞానం. దానికీ దీనికీ కాకుండా పోవటం అజ్ఞానం.

జీవితం మనకు జ్ఞాన పీఠాన్ని అందిస్తుంది. అన్ని పీఠాల్లా ఈ పీఠమూ మనకు అధికారాన్ని అందిస్తుందని ఆశించటం అజ్ఞానం. అధికారాన్ని అందించటానికి బదులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మనలోని అహంకారాన్ని త్రుంచగలిగితేనే జ్ఞానపీఠం అర్థవంతం అవుతుంది. జ్ఞానసిద్ధి కలిగిన తర్వాత మళ్లీ వెనక్కు ప్రయాణిస్తానంటే ఎలా? యుటర్న్ లేనిదే జ్ఞానమార్గం. యుటర్న్ లేనిదే జ్ఞానయోగం. జానెడు పీటా, బెత్తెడు పొట్టే జీవితం కాదు కదా! ఒకనాటి అధికారం మరొకనాడు అదృశ్యమయ్యే తీరుతుంది ... అలాగే తిన్నదీ హరించుకుపోతుంది. ఈ జీర్ణవ్యవస్థతో ఈ దేహమూ ఒకనాటికి జీర్ణదశకు చేరుకుంటుంది.

> దృశ్యంగా కనిపించే పీఠాలు బాహ్య జీవితానికి కొంతవరకు వెలుగునిస్తాయి. ఆంతరిక జీవితానికి మాత్రం ప్రజ్ఞానపీఠం నిత్యప్రకాశనమే. ధర్మార్థకామ మోక్షాలను సమంగా ఆదరించటం తెలిసినపుడే ప్రజ్ఞానపీఠం శక్తిపీఠం అవుతుంది.

దృశ్యంగా కనిపించే పీఠాలు బాహ్యజీవితానికి కొంతవరకు వెలుగునిస్తాయి. ఆంతరిక జీవితానికి మాత్రం ప్రజ్ఞానపీఠం నిత్యప్రకాశనమే. నాలుగు కోళ్లపైన నిలబడింది కాదు ప్రజ్ఞానపీఠం. ధర్మార్థకామమోక్షాలను సమంగా ఆదరించటం తెలిసినపుడే

## కొత్తకోణంలో గీతారహస్యాలు

# ఉరిమిన శంఖం ... మెరిసిన విషాదం

కష్టాలు కౌగిలించుకోవాలి ... మనసు ఎంతో కొంత కలత చెందాలి ... కన్నీరు వొలకాలి ... అహంకారం తొలగాలి ... అజ్ఞానం ప్రిదిలిపోవాలి. అప్పుడుకానీ అవరోధాలు పక్కకు తప్పుకోవు ... ప్రయత్నలోపం ఉండదు ... కృషి తరగదు ... పట్టుదల పెరుగుతుంది. అలా మడమతిప్పని ధీరత్వంతో విజయం సిద్ధిస్తుంది ... సంతృప్తి నెలకొంటుంది. ఇటువంటి కృషీవలురు రాజ్యపాలనతో, సేవాదృక్పథంతో రాజర్షులవుతారు ... ఆత్మజ్ఞానంతో, యోగసాధనతో బ్రహ్మర్షులవుతారు.

మనకు తెలిసిన మహాభారతంలో ధృతరాష్ట్ర తనయులు రాజులు కాగలిగారే కానీ రాజర్షులు కాలేకపోయారు. రాజులు కావలసిన పాండవులు దుర్యోధనాదుల అధర్మవర్తనంతో రాజులు కాలేకపోయారు. అందుకే ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో కుంతీపుత్రులు, గాంధారీపుత్రులు రాజ్యాధికారం కోసం తలపడుతున్నారు. ధర్మక్షేత్రంలో పాండవులు విజయులై రాజర్షులు కావాలి. యోగీశ్వరుడైన కృష్ణుడు పాండవమధ్యముడికి సారథి కాబట్టి రేపటి రాజర్షులు బ్రహ్మర్షులుగా పరిణమించటానికి సారథ్యం వహిస్తాడా?

> దేహాన్ని వీడిన తర్వాత ఉండబోము అనేది లేదు. ఈ దేహానికి కౌమారం, యౌవనం, వార్థక్యం క్రమగతిన సంప్రాప్తమవుతున్నట్లే దేహాంతర ప్రాప్తి కలుగుతుంది. కాబట్టి మోహంలో పడటం వివేకవంతుల లక్షణం కాదు.

★

బ్రాహ్మీముహూర్తంలోనే రెడీ అయిన కృష్ణార్జునులు ఉదయసంధ్యలో యోగానుష్ఠానులై బాలభానుడు నునువెచ్చగా తాకుతున్న వేళ ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలోకి ధవళాశ్వాలు గల రథంలో చేరుకుంటుండగా –

ద్రోణాచార్యుల శిష్యుడు, ద్రుపద రాజు పుత్రుడు అయిన దృష్టద్యుమ్నుని వ్యూహరచనలో ఏడు అక్షౌహిణుల పాండవ సైన్యం సమరానికి సిద్ధమవుతుండగా –

కొత్తకోణంలో గీతారహస్యాలు

# విచారవర్తనంలో ఆత్మవిచారణ

మానసిక కలతలు మానవజన్మకు సహజాలు. మనోవేదనలే దుఃఖానికి కారణాలు. దుఃఖించటానికి కారణాలు ఉన్నట్లుగానే ఆ దుఃఖాన్ని నిరోధించటానికీ మార్గాలు ఉన్నాయి. ఎంతలా పోటెత్తే సముద్రమైనా శాంతించక తప్పదు. కదలితత్వాన్ని అర్థం చేసుకోగలిగితే జీవనతత్వమూ అర్థమవుతుంది. సముద్రం ఘోషిస్తూనే ఉంటుంది ... జీవితం సంఘర్షిస్తూనే ఉంటుంది. ఇవి సృష్టి వైచిత్రిలోనివే.

ఉవ్వెత్తున ఎగసిన అల కబళించటానికే అన్నట్టు మనపైకి తన్నుకు వస్తున్న ట్టుంటుంది. అల్లంత దూరాన దాని ఉగ్రత్వం వేరు ... విరిగిన తర్వాత దాని స్వభావం వేరు. దుఃఖంగా పరిణమించే దిశలో మనోవ్యాకులతా ఉగ్రంగానే పోటెత్తుతుంది. దుఃఖోపశమనంతో కానీ ప్రశాంతత అంది రాదు.

> ఉవ్వెత్తున ఎగసిన అల కబళించటానికే అన్నట్టు మనపైకి తన్నుకు వస్తున్నట్టే దుఃఖంగా పరిణమించే దిశలో మనో వ్యాకులతా ఉగ్రంగానే పోటెత్తుతుంది. దుఃఖోపశమనంతో కానీ ప్రశాంతత అంది రాదు.

అవును, అర్జునుడు కాస్తంత నెమ్మదిస్తున్నాడు. కలత నుండి తేరుకుంటున్న పార్థుడి భుజంపై చేయివేసాడు కృష్ణుడు. కృష్ణుడి చూపుతో అర్జునుడి చూపు కలిసింది. అలా చూపులు కలిసిన రెప్పపాటు కాలంలో అర్జునుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యాడు. కృష్ణుడు మరోమారు మందస్మితుడయ్యాడు ... పార్థుడు పులకించాడు.

ఆ పులకింతతో కుంతీతనయుడు యశోదాతనయుడ్ని చూస్తూ మైమరచాడు. మాధవుడి రూపం వెలుతురుముద్ద అయింది. కాంతి రూపంగా నేలను వదిలి ఆకాశం వైపు కదలనారంభించింది.

అర్జునుడు తలెత్తి కృష్ణకాంతిని చూస్తుండగానే తన దేహం తేలికపడటం గమనించాడు. తన రూపం కృష్ణతేజం వెంట ... తనదీ కాంతిరూపమే. తోకచుక్కకు

# ఆత్మతత్వం వికార రహితం

ఆత్మ అజం, అవ్యయం అంటే పుట్టుక, క్షయం లేనిది.

*“వేదా వినాశినం నిత్యం య ఏన మజమవ్యయమ్*
*కథం స పురుషః పార్థ కం ఘాతయతి సంతి కమ్”*

వినాశనం లేనిదిగాను, నిత్యమైనదిగాను ఆత్మను దర్శించగలిగితే దేహాతీతంగానే ప్రతిఒక్కరిని చూడటం జరుగుతుంది. ఆత్మకు స్వవర్గం, వైరివర్గం అంటూ ఉండదు కాబట్టే అర్జునుడు ఆత్మజ్ఞానంతో ప్రతిపక్షంలోని వారిని చంపటానికి సిద్ధపడలేదు, చంపించటానికీ ఇష్టపడలేదు. కారణం ఆత్మ వికారాలకు లొంగేది కాదు. వికారాలే కాదు ఏ కర్మలూ ఆత్మను చేరలేవు. అంటే కర్తృత్వాన్ని ఆత్మకు ఆపాదించటం సాధ్యపడదు.

> వికారాలే కాదు ఏ కర్మలూ ఆత్మను చేరలేవు. ఆత్మ వికారాలకు లొంగేది కాదు. వికారాలే కాదు ఏ కర్మలూ ఆత్మను చేరలేవు. అంటే కర్తృత్వాన్ని ఆత్మకు ఆపాదించటం సాధ్యపడదు. నిజానికి, కర్తృత్వ భావన కూడా ఒక వికారమే!

నిజానికి, కర్తృత్వ భావన కూడా ఒక వికారమే! కాబట్టి వికారాలకు లోను కాకుండటమే అంటే సమంగా స్వీకరించటమే ఆత్మజ్ఞానం. అంటే మనం దేహాన్ని, మనస్సును జ్ఞానపూర్ణంగానే భావిస్తాం కానీ నిజానికి దేహాన్ని, మనస్సును దాటిందే ఆత్మ. కాబట్టి ఆత్మజ్ఞానమే పూర్ణజ్ఞానం. ‘వేదవినాశినం’ అంటే వినాశనం లేనిదని తెలుసుకోవటమే ఆత్మజ్ఞానం. ఈ ఆత్మజ్ఞానం సంపూర్ణంగా కలవాడు కృష్ణుడు కాబట్టే చంపేది, చంపించేది అన్న భావనను త్రోసిపుచ్చాడు.

*“వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి*
*తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ”*

‘వాసాంసి జీర్ణాని’ – పాత వస్త్రాన్ని, ‘యథా’ – ఏ విధంగా, ‘విహాయ’ – త్యజిస్తామో, ‘నవాని’ – నూతన, ‘గృహ్ణాతి’ – గ్రహిస్తామో ...

కొత్తకోణంలో గీతారహస్యాలు

# సంయోగ, వియోగ ఆత్మజ్ఞానం

అనుమానం అసంపూర్ణ పరిణామం ... శంకారాహిత్యమే పరిపూర్ణత్వం. ఎంతలా ఆధ్యాత్మిక సంపన్నులమైనా, ఎంతలా వరప్రసాదితులమైనా అనుమానం మనల్ని నిర్వీర్యుల్ని చేస్తుంటుంది. అయితే ఇది తెలుసుకోలేక అనుమానాన్ని కూడా ఒక 'మాయ'కే చేరుస్తుంటారు ఆధ్యాత్మికులు. కానీ ఈ అనుమానాన్ని మాయగా భ్రమించక, అనుమాన తెరలు వీడటమే అసలైన ఆధ్యాత్మికత్వం ... ఆత్మతత్వం. అదే సక్సెస్‌కు, స్పిరిట్యుయాలిటీకి తొలి సోపానం.

*"అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్*
*తథాపిత్వం మహాబాహో నైవం శోచితుమర్హసి"*

అనుమానం కూడా ఒక 'మాయ' అని అనుకుంటుంటాం. కానీ ఈ అనుమానాన్ని మాయగా భ్రమించక, అనుమానతెరలు వీడటమే అసలైన ఆధ్యాత్మికత్వం ... ఆత్మతత్వం. అదే సక్సెస్‌కు, స్పిరిట్యుయాలిటీకి తొలి సోపానం.

ఈ గీత అర్జునుడి అనుమాన ప్రవృత్తికి కృష్ణుడి నివృత్త సమాధాన బీజం. ఆత్మను దేహరూపంలో చూస్తూ 'పునరపి జననం పునరపి మరణం' అన్నట్లుగా నిత్యం జన్మిస్తున్న దానిగా, నిత్యం మరణిస్తున్నదానిగా చూస్తూ శోకించటం తగదు అన్నది కృష్ణ ఉవాచ. పుట్టటం ఖాయం, చావటం ఖాయం అని తెలుసుకున్న తర్వాత ఇంకా దుఃఖించి ప్రయోజనం లేదు కదా!

*"జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ*
*తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి"*

అవును, పుట్టినవారు మరణించకపోరు. మరణం మరొక జననానికి తావివ్వకా పోదు. ఈ జనన మరణాలు తప్పింప శక్యంకానివి ... అపరిహార్యాలు. ఇలా పరిహరించటం సాధ్యం కాని చావు పుట్టుకల గురించి చింతిస్తూ శోకించటం అజ్ఞానమే!

సృష్టి ధర్మ గతిని మార్చటం సాధ్యమా?! అంటే సృష్టి ధర్మాలను వ్యతిరేకించి

కొత్తకోణంలో గీతారహస్యాలు

# ఆత్మది ఆశ్చర్యార్థక అస్తిత్వం

మనమే గుర్తించని రీతిన మనం తప్పిపోతున్నాం ... మనకు మనంగా మిగలలేకపోతున్నాం. కారణం మనది ఇంద్రియభోగం ... ప్రాపంచిక లాలసత... వస్తు సంపదతో విర్రవీగుతూ 'ఆత్మ' సంపన్నతను పట్టించుకోవటం లేదు. భౌతిక సుఖాలు, భౌతిక ఆర్భాటాలు, భౌతిక ఆచ్ఛాదనలు, భౌతిక పలవరింతలు, భౌతిక తాపత్రయాలు – ఇంతేనా భోగ జీవితం ... ఇంతేనా సుఖ సంసారం?!

కళ్లతో చూసిందే వాస్తవం అనుకుంటున్నాం ... అదే జీవితం అనుకుంటున్నాం. మనకు కనిపించనిది అవాస్తవం కాదు కదా! అంటే మనం సంకుచితత్వంతోనే నిలబడుతున్నాం. వ్యాపించాలన్నా కనిపించని వ్యాకులత. ఎన్నడూ ఆశించనిది, తలపోయనిది కళ్ల ముందరకొచ్చే టప్పటికి కలవరపాటుతో కుప్పకూలుతుంటాం. కురుక్షేత్రంలో అర్జునుడి పరిస్థితి ఇదే.

> సాంఖ్య జీవనంలో అంతరంగ చైతన్యం, విశ్వ చైతన్యం సంలీనం కావాలి. దృశ్యాలనే కాక అదృశ్యాలను చూడ గలగాలి ... మానవ ప్రవృత్తి విశ్వప్రకృతిని అందుకోగలగాలి. ఆ అన్వేషణ ఆత్మ పరంగా సాగాలి.

కృష్ణుడంతటివాడు తనకు సారథి అయినప్పటికీ అర్జునుడు తన 'స్థితి'ని మరచాడు... తన ప్రాపంచికత తన ఆత్మను నిలదీసినట్లైంది. ఈ నిలదీతతో తాను మారాడే తప్ప ప్రాపంచికతలో మార్పు లేదు. తన ఆలోచనలలో మార్పే తను ముందడుగు వేయటానికి ప్రతిబంధకమవుతోంది. నిజానికి ఈనాటి అర్జునుడి స్థితికి కారణం అంతరంగం నుండి తన్నుకొచ్చిన ఆరాటమే!

విషాదంలో మునిగిన అర్జునుడి ఆలోచనలో సఖ్యత అంటే పొంతన లేదు. అన్నట్టు సఖ్యతాపరంగా వివేకం లోపించటమే సాంఖ్యం. జీవన వివేకం లేకపోవటం లోపమే! అందుకే అద్వితీయం కావలసిన అర్జునుడి వ్యక్తిమత్వం ద్వితీయానికి పడిపోయింది. అంటే నిర్ణయ పటిమలేని వ్యక్తిత్వమైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kottakonamlo+Geeta+Rahasyalu+Atmageeta**

* * *